
నేను ట్యూషన్నుంచి వచ్చేసరికి వాకిట్లో వదిన దిగాలుగా కూర్చునుంది.

"అదేం వదినా! అలా ఉన్నావు?" అన్నాను వస్తూనే.

"మా అమ్మకి సీరియస్‌గా ఉందట. టెలిగ్రామ్ వచ్చింది" అంటూ వదిన కన్నీళ్లు పెట్టుకుంది.

# అత్యాచారం

పి.యస్.ఎన్.రెడ్డి




నాకేం చేయాలో తోచలేదు.

అన్నయ్య ఎవరో స్నేహితుడి చెల్లెలు పెళ్లికని వెళ్లి ఇంకా రాలేదు.

అప్పుడు నమయం తొమ్మిది కావస్తోంది. ఆ రాత్రి నమయంలో బన్సులు దొరకడం కష్టం. అలా అని వదిన ఏడుస్తూ కూర్చుంటే ఎలా ఊరుకోగలను.

వదిన వాళ్ల అమ్మగారి ఊరు మాకు నుమారు ఇరవై అయిదు కిలోమీటర్లు ఉంటుంది. గంట ప్రయాణం. ఏ మెటడోరో దొరక్కపోదని వదిన్ని ప్రయాణం అవమన్నాను.

★ ★ ★

బస్ కాంప్లెక్స్‌కి వెడితే బన్సులుంటాయో? ఉండవో? అదే పాత బస్‌స్టాండ్‌కి వెడితే మెటడార్లో, లారీలో దొరుకుతాయనే ఉద్దేశంతో పాత బస్సుస్టాండుకి తీసుకెళ్లాను.

నమయం తొమ్మిదిన్నర అయింది. బస్‌స్టాండులో ప్రయాణీకులెవరూ లేరు. దానికితోడు కరంటొకటి లేదేమో, చీకటిగా బిక్కుబిక్కుమంటూ ఉంది. జన నంచారం కూడా లేదు. ఆకాశం మేఘావృతమై వర్షం వచ్చే నూచనలు కనిపిస్తున్నాయి. గాలి చల్లగా వీస్తోంది.

అది బస్‌స్టాండని పేరేగాని, చిన్న రేకుల షెల్టర్ తప్ప అక్కడేమీ ఉండదు. అదీ వర్షమొస్తే తడిసిపోవలసిందే. చుట్టూ ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు.

బస్ స్టాండుకి ఫర్లాంగు దూరంలో చీకట్లో రెండు టాక్సీలు ఆగున్నాయి. అదిగాని వెడతాయేమోనని వదిన్ని నించోమని చెప్పి వెళ్లాను. వాళ్లు ఎక్కడికీ వెళ్లమని చెప్పేనరికి వెనక్కి మరలాను.

ఎవరో వదిన మొహంమీద టార్చిలైటు వేసి గదమాయిస్తున్నారు. నేను దగ్గరకొచ్చేవరకు తెలియలేదు వాడొక కానిస్టేబుల్ అని.

"ఇక్కడేం చేస్తున్నారు?" అన్నాడు మావైపు అనుమానాస్పదంగా చూస్తూ.

నేను విషయం వివరించి జేబులోంచి టెలిగ్రామ్ తీసి చూపించాను. అయినప్పటికీ నమ్మకం కలగనట్టుగా వదిన వైపు అదోలాచూస్తూ చీకట్లో ఆగి ఉన్న టాక్సీల వైపు కదిలాడు.

ఒకటి, రెండు లారీలు వచ్చాయి గానీ ఆవలేదు. పావుగంట గడిచింది. ఏవోకటి రాకపోతాయా అని అనహనంగా అటూ ఇటూ చూస్తున్నాను.

ఇంతలో ఇందాకటి టాక్సీ డ్రైవర్లిద్దరినీ వెంటేనుకుని మా దగ్గరకు వచ్చాడు కానిస్టేబుల్.

"మిమ్మల్ని చూస్తే నా కెందుకో అనుమానంగా ఉంది. స్టేషన్‌కు నడవండి" అన్నాడు లాఠీని విలానంగా ఊపుతూ.

నాకు ఒళ్లు మండింది. మా బాధల్లో మేముంటే మధ్యలో ఈ వెధవ గోలేంటి? అని మనసులో తిట్టుకుంటూ చిరాగ్గా వాడివైపు చూశాను. అప్పటికే వదిన భయంతో కంపించిపోతోంది.

నా మొహం మీదకి టార్చిలైటు వేసి "ఏంట్రా ఆ వెధవ చూపు నువ్వూను" అంటూ లాఠీ ఎత్తి రెండు తగిలించాడు.



**భయం**

"చుట్టాలను బస్టాండ్ వరకూ దిగపెట్టి వస్తారు ఎందుకని?" అడిగాడు శ్యామ్ గోపిని.

"ఏముందిరా... వెళ్ళిన వారు బస్ దొరకలేదన్న వంకతో మళ్ళీ వస్తారన్న భయంతో" చెప్పాడు గోపి.

అమలాపురం    పచ్చిగోళ్ళ సుధ

ఆ హఠాత్పరిణామానికి హతాశుణ్ణయ్యాను. నానా స్థబ్ధత నుంచి తేరుకొనేలోపు టాక్సీ డ్రైవర్లిద్దరూ నా రెండు చేతులూ వెనక్కి విరిచి పట్టుకున్నారు.

కానిస్టేబుల్ కలియుగ కీచకుడిలా నవ్వుతూ ఒకచేత్తో వదిన జబ్బ పట్టుకుని, మరోచేత్తో అరవకుండా నోరు నొక్కి షెల్టర్ వెనక ఉన్న తుప్పల్లోకి లాక్కుపోయాడు.

నా ఒంట్లో రక్తమంతా నలనలా మరిగిపోయింది. పిచ్చిగా అరుస్తూ డ్రైవర్ల పట్టు వదిలించుకుని షెడ్డు వెనక్కు పరుగెత్తాను.

డ్రైవర్లిద్దరూ నన్ను పట్టుకుని నోట్లో కర్చీఫ్ కుక్కి, అక్కడా, ఇక్కడా అని చూడకుండా కుళ్లబొడిచి వదిలేశారు.

నా కళ్లెదురుగానే వదిన ఖాకీగుడ్డల కామాగ్నికి బలైపోయింది. వాడి తర్వాత డ్రైవర్లిద్దరూ.

భగవాన్! ఏమిటి మాకీ శిక్ష! మెదడులో నరాలు చిట్లిపోతాయేమో అన్నంత బాధ. ఎదురుగా జరుగుతున్న ఘోరాన్ని చూడలేక నిస్సహాయుణ్ణై కళ్లు మూనుకున్నాను బాధను పంటికింద అదిమిపెడుతూ. ఆ నమయంలో నా చేతిలో స్టెన్‌గన్ ఉంటే వాళ్ల ముగ్గురి శరీరాలు తూట్లు పడేట్లు కాల్చుండేవాణ్ణి.

★ ★ ★

డి.ఎస్.పి. ఆధ్వర్యంలో ఐ.పి.సి. 376, 334 సెక్షన్ల ప్రకారం కేను నమోదు చేసి నిందితుల్ని అరెస్టు చేసి వదినకు వైద్య పరీక్షలు చేయించారు. ఈ విషయం ప్రముఖ దినపత్రికలన్నింటిలోను వచ్చింది.

ఊరునుంచి వచ్చిన అన్నయ్య జరిగిన దానికి సానుభూతి చూపిస్తాడని, వదినను అక్కున చేర్చుకుని ఓదారుస్తాడని ఆశించాను. కాని అలా జరగలేదు.

అన్నయ్య అనలు వదినతో మాట్లాడటమే మానేశాడు. వదిన మొహం చూస్తేనే పాపమన్నట్లు ఎడమొహం, పెడమొహంగా ఉంటున్నాడు. వదిన పట్ల ఏవగింపుగా ఏదో మైలపడిన వస్తువు ఇంట్లో ఉన్నట్లు చూస్తున్నాడు. అన్నయ్య ప్రవర్తన పుండుమీద కారం చల్లినట్టయి వదిన మరింత కుమిలిపోసాగింది. అన్నయ్య ఎందుకలా మూర్ఖంగా ప్రవర్తిస్తున్నాడో, అనలు వదిన చేసిన తప్పేమిటో నాకు అర్థం కాలేదు.

వదిన ఎప్పుడు ఎలాంటి అఘాయిత్యానికి పాల్పడుతుందోననే భయంతో పగలనక, రాత్రనక కంటికి రెప్పలా కాచుకుంటున్నాను. వదిన్ని నేనెందుకు కనిపెట్టుకుంటున్నానో అర్థమైనట్టుంది నన్ను పట్టుకుని భోరున ఏడ్చింది.

"వదినా! నువ్వు ఎవ్వరికి అక్కర్లేకపోయినా నాకు కావాలి. నువ్వు లేకపోతే బ్రతకలేను. ప్లీజ్, నా కోసమైనా రెండు ముద్దలు తిను వదినా!" అశ్రునయనాలతో ప్లేటులో అన్నం పెట్టి తీనుకొచ్చాను.

"వద్దు బాబూ! తినాలని లేదు." అంది వదిన పైట చెంగుతో ఒత్తుకుంటూ. బలవంతాన రెండు ముద్దలు తినిపించాను.

నేను చిన్నప్పటి నుంచి అన్నయ్య దగ్గరే ఉన్నాను. నాకు వదిన దగ్గరున్న చనువు మా అమ్మ దగ్గర కూడా లేదు. వదినకు పిల్లలు లేరేమో నన్ను తన సొంత కొడుకుకంటే ఎక్కువగా ప్రేమించింది, ఆదరించింది. అందుకే నాకు వదినంటే ప్రాణం. పగలు, రాత్రి ఆమెను జాగ్రత్తగా కనిపెట్టుకునే ఉన్నాను.

పాతపేపర్లు ముందేనుకుని చదివిన వార్తలే చదువుతున్నాను. వాటిలోనూ ఇలాంటి వార్తలే దర్శనమిస్తున్నాయి. ఆడది అర్ధరాత్రి ఒంటరిగా తిరగాలని కలలు గన్న న్వతంత్ర భారతావని ఇది. కానీ అనునిత్యం ఓ తల్లి, ఓ చెల్లి, ఓ అక్క, ఓ వదిన ఏదో ఒకచోట కామాంధుల కర్కశత్వానికి బలవుతూనే ఉంది. పత్రికలు వార్తలు ప్రచురిస్తాయి. మహిళా నంఘాలు, రాజకీయ పక్షాలు రెండు రోజులు ఆందోళన చేస్తాయి. అంతలో మరో అరాచకం జరుగుతుంది. మళ్లీ దాని గురించి పత్రికా ప్రకటనలు, ఆందోళన. ఇంతలో ఇంకొకటి... పాత కేనులు ఏమయ్యాయో పట్టించుకోరు. ప్రజలకూ అంతగా జ్ఞాపకం ఉండవు. ఖాకీబట్టల చాటున, ఖద్దరు వస్త్రాల చాటున, నూటు బూటులో టిప్‌టాప్‌గా కసాయి ముష్కరులు స్వేచ్ఛగా విహరిస్తూనే ఉన్నారు.

మిర్యాలగూడ అభాగిని కావచ్చు, చలకుర్తి ముత్తమ్మ కావచ్చు, అమరావతి అమాయకురాళ్లు కుమారి, జ్యోతిలే కావచ్చు. నిత్యం ఈ పవిత్ర వేదభూమిలో కీచక వర్యంలో ఓ స్త్రీ దురహంకారానికి, కామాగ్నికి నమిథ కావలసిందేనా!

ఆలోచనలు సాగుతున్న కొద్దీ మస్తిష్కంలో నరాలు తెగుతున్నట్లుగా ఉంది. ఆలోచించి.. ఆలోచించీ....

అప్పటికే మూడు రోజుల నుంచి కంటిమీద కునుకు లేదేమో, ఎంత ఆపుకుందామని ప్రయత్నిస్తున్నా కళ్లు మూతలుబడిపోతున్నాయి. రెండుసార్లు పెరట్లోకి వెళ్లి ముఖం కడుక్కుని వచ్చాను. అయినా ఫలితం లేకపోయింది.

ఎప్పుడు నిద్రలోకి జారిపోయానో తెలియలేదు. తెల్లవారుజామున మెలకువవచ్చి చూసేనరికి వదిన నిర్జీవంగా సీలింగ్ ఫ్యాన్‌కి వేలాడుతోంది.

"వదినా!" కంఠనాళాలు తెగిపోయేలా అరిచాను.

●